నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

ఆదివారం 31, డిసెంబర్ 2023 పేజీలు: 04

## విద్యార్థి పోరాటాల వారధి - త్యాగాల రథసారధి



4 లో

### జనవరి 3న నిర్వహించే స్కిల్ డెవలప్మెంట్ ..

# భూమి పూజకు సీఎం రేవంత్ రెడ్డి

**ఆహ్వానించిన పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఝాన్సీరెడ్డి**


2 లో

తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 30:

జనవరి 3వ తేదీన మండల కేంద్రం లోని గుర్తూరు గ్రామంలో స్కిల్ డెవలప్మెంట్ ప్రాజెక్టు కోసం నిర్మాణం భూమి పూజ కార్యక్రమానికి హాజరు కావలసిందిగా శనివారం సీఎం రేవంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించగా అందుకు వారు సానుకూలంగా స్పందించినట్లు పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి తెలిపారు. అనంతరం ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గంలో నిరుద్యోగ సమస్య జటిలంగా ఉన్న తరుణంలో వారి బాధలను చూసిన సందర్భంగా గుర్తూరు గ్రామంలో స్థలాన్ని కొనుగోలు చేశానని అన్నారు. గతంలో ఇచ్చిన హామీలను నమ్మి గెలిపించిన ప్రజల రుణం తీర్చుకునేందుకు స్కిల్ డెవలప్మెంట్ ప్రాజెక్టును నిర్మించలని అన్నారు.








# చిన్నన్న మర్మమేంటో..?

-చిన్నారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో చేరిన బిజెపి అసంతృప్త నేతలు
-ఎమ్మెల్యే ప్రమేయం లేకపోవడంపై సర్వత్రా ఆసక్తికర చర్చ
-తనయుడి ప్రాబల్యం పెంచే ఎత్తుగడేనా.?


2 లో



2 లో

## ప్రజా సమస్యల పరిష్కారానికే

# ప్రజాపాలన

పార్టీలకతీతంగా ప్రభుత్వ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక

ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

# ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజాపాలన

**-పార్టీలకతీతంగా ప్రభుత్వ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక**

**-ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**

వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) జి. శ్రీనివాస్ జగత్ పల్లి డిసెంబర్ 30:

రాష్ట్రంలో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని ఈ ప్రజా పాలన కార్యక్రమంలో పార్టీలకతీతంగా ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. శనివారం ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా వనపర్తి పట్టణంలోని 11వ వార్డు రామ్ నగర్ కాలనీ 31 వార్డు కేడిఆర్ నగర్ లో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత పది సంవత్సరాల %దీ=ా% పాలనలో ప్రజా



సమస్యలు పట్టించుకునే నాధుడే లేడని, ప్రభుత్వ భూముల కబ్జాలు కమిషన్ల పైనే దృష్టి సారించి నాయకులు కోట్లకు పడగలెత్తారని విమర్శించారు. ఇక నుంచి ప్రజా సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారిస్తోందని ఒక్కొక్కటిగా అన్ని సమస్యలను పరిష్కరించుకుందామని ఆయన పేర్కొన్నారు. జనవరి 6వ తేదీ వరకు కొనసాగే ఈ ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో దరఖాస్తు చేసుకునే ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరుతుందని అందులో ఎలాంటి సందేహాలు ఉండకూడదని



ఆయన అన్నారు.అధికారులు దరఖాస్తులు స్వీకరణ కేంద్రాల వద్ద ఎలాంటి సమస్యలు లేకుండా ఏర్పాట్లు చూసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్లు సుమిత్రయాదగిరి, రాధాకృష్ణ, జయసుధ మధుసూదన్ గౌడ్, చీర్ల సత్యం సాగర్, విభూతి నారాయణ, కోఆప్షన్ సభ్యురాలు కైరున్ షఫీ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చీర్ల చందర్ పట్టణ మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి, పట్టణంలోని కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నన్న మర్మమేంటో..?

వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) జి. శ్రీనివాస్ యాదవ్ జగత్ పల్లి డిసెంబర్ 30:

బిజెపి అసంతృప్త నేతల చేరికలపై వనపర్తి కాంగ్రెస్ లో ఒక్కసారిగా కలకలం మొదలైంది. బిజెపిలో క్రియాశీలకంగా ఉన్న మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బి. కృష్ణ, జిల్లా కార్యదర్శి బి. పరశురాం వారి ఇరువురి సతీమణులు ప్రస్తుత బీజేపీ కౌన్సిలర్లు రమాదేవి, పద్మ లు కాంగ్రెస్ పార్టీలో శుక్రవారం చేరారు. ఈ చేరిక ఎమ్మెల్యేగా గెలిచి 30 రోజులు కూడా గడవని మేఘా రెడ్డి ప్రమేయం లేకుండానే మాజీ మంత్రి చిన్నారెడ్డి నేతృత్వంలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలో పార్టీ తీర్థం పుచ్చుకొని సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. ఇదిలా ఉండగా వనపర్తి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఊహించని రీతిలో చిన్నారెడ్డికి కేటాయించిన టికెట్ ను మారుస్తూ మేఘారెడ్డికి కేటాయించారు. దీంతో ఒక్కరోజు వ్యవధిలోనే పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉంటానని తాను పార్టీ మారే ప్రసక్తే లేదని చిన్నారెడ్డి బహిరంగంగా ప్రకటిస్తూనే తన కుమారుడిని రెండేళ్ల ముందు ఫీల్డ్ లోకి దించి ఉంటే పరిస్థితి ఇలా ఉండేది కాదని తాను పొరపాటు చేశానని అప్పట్లో ఎన్నికల ముందు వ్యాఖ్యానించారు. దీంతోపాటుగా తనయుడు ఆదిత్య రెడ్డిని బహిరంగ ఆత్మీయ సమావేశంలోనే మాట్లాడుతూ ఆదిత్య ఇక నుంచి పని చేసుకో.. వచ్చే భవిష్యత్తు నీదే అని తన మనసులోని మాటను బయటపెట్టారు. ఆ మాటలకు అనుగుణంగానే చిన్నారెడ్డి తన ప్రాబల్యం పెంచుకునేందుకు రాజకీయ వ్యూహంతో పావులు కదుపుతున్నారు. చిన్నారెడ్డి హటావో .. కాంగ్రెస్ బచావో అంటూ ఆనాడు పెద్ద ఎత్తున నినాదాలు చేసిన కాంగ్రెస్ సీనియర్ నాయకులను ఇటీవల అక్కున చేర్చుకునే తరహాలో సంకేతాలు ఇస్తూనే బిజెపి నాయకులను కాంగ్రెస్ లో చేర్పించడం పట్ల చిన్నారెడ్డి మర్మం ఏంటోనని రాజకీయ వర్గాల్లో, కాంగ్రెస్ శ్రేణుల్లో ఆసక్తికర చర్చ జరుగుతోంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో రాజ్యసభ లేదా ఏదైనా గౌరవప్రదమైన పోస్టు తనకు దక్కుతుందనే భావనతోనే స్థానిక సంస్థల ఎన్నికల్లో తన మాటే చెల్లుబాటు అయ్యేలా చిన్నారెడ్డి వ్యూహాలకు పదును పెడుతున్నట్లు అనుమానాలకు తావిస్తోంది. అంతేకాకుండా మేఘారెడ్డి వద్ద ఉన్న కొందరు క్రియాశీలక నాయకులు అన్నీ తామే అన్నట్లుగా వ్యవహరిస్తుండడం కాంగ్రెస్ సీనియర్ నాయకులెవ్వరిని ఆశించిన స్థాయిలో దరి చేర్చుకోవడంలో ఎమ్మెల్యే చాకచక్యం ప్రదర్శించకపోవడం కూడా కాంగ్రెస్ సీనియర్లలో మేఘా రెడ్డిపై అసంతృప్తికి కారణమవుతోంది. వీటన్నింటినీ నిశితంగా పరిశీలిస్తున్న చిన్నారెడ్డి తనకు అనుకూలంగా మలుచుకునేందుకు మునుముందు రాజకీయ ఎత్తుగడలు ఎలా వేస్తారో అని ప్రచారం జరుగుతోంది. ప్రభుత్వం ఏర్పడి నెల రోజులు గడవకముందే బిజెపి నాయకుల చేరికతో ఆధిపత్య పోరులో పై చేయి ఎవరిదనేది నియోజకవర్గంలో ఉత్కంఠ రేపుతోంది. చిన్నారెడ్డి నేతృత్వంలో బిజెపి నాయకులను కాంగ్రెస్ పార్టీలో చేర్పించి వెంటనే సీఎం రేవంత్ రెడ్డి తో కల్పించడం మేఘా రెడ్డి వర్గీయులకు కోపం తెప్పించింది. ప్రజా పాలన కార్యక్రమాల్లో బిజీగా ఉన్న ఆయనను వెంటనే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి పిలిపించి బిజెపి నాయకుల చేరికలను గట్టిగా ఖండించారు. మీ ప్రమేయం లేకుండానే పార్టీలో చేర్చుకోవడం అంటే క్రమశిక్షణను ఉల్లంఘించడమేనన్నారు. కాంగ్రెస్ పార్టీకి రాష్ట్ర క్రమశిక్షణ సంఘం చైర్మన్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న చిన్నారెడ్డికే క్రమశిక్షణ లోపించిందని ఆయన వ్యవహార శైలిపై ఫిర్యాదు చేసే యోచనలో ఉన్నట్లు కూడా తెలిసింది. బిజెపిలో క్రియాశీలకంగా, ఓ రకంగా చెప్పాలంటే నియోజకవర్గస్థాయి కార్యకలాపాలను నిర్వహించిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. కృష్ణ స్థానిక ఎమ్మెల్యే ప్రమేయం లేకుండా చిన్నారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం కూడా ఒక బలమైన రాజకీయ సంకేతం అనే వాదన వినిపిస్తోంది.

# ప్రతి ఒక్కరి దరఖాస్తు స్వీకరిస్తాం

మహబూబాబాద్,(నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 30:

ప్రతి ఒక్కరి నుండి దరఖాస్తు తప్పనిసరిగా స్వీకరిస్తామని జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు. శనివారం మహబూబాబాద్ మండలం అయోధ్య గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన కార్యక్రమంలో సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ప్రజా పాలన కార్యక్రమం క్రింద ప్రతి ఒక్కరి నుండి దరఖాస్తు స్వీకరిస్తామని జిల్లా కలెక్టర్ తెలియజేశారు.ప్రజలు సమన్వయం పాటించాలని, ఆందోళన చెంది దరఖాస్తు ఫారం లో తప్పులు నింపరాదని అధికారులను అడిగి తెలుసుకోవాలన్నారు. జనవరి ఆరవ తేదీ వరకు దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ఉంటుందన్నారు.



దరఖాస్తులను జిరాక్స్ తీయించరాదని అర్హులైన వారు ఉచితంగానే ప్రభుత్వ అధికారుల నుండి దరఖాస్తు పొందవచ్చునన్నారు. ప్రభుత్వం ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని సంక్షేమ పథకాలను అమలు పరచేందుకు దరఖాస్తుల స్వీకారణ కార్యక్రమం.. చేపట్టిందన్నారు..అభయ హస్తం కింద గ్యారెంటీల పథకాలకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో రమాదేవి, ఆర్డిఓ అలివేలు, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్ కోల సత్యం, ఎంపీటీసీ మిట్ట గంటి రామ్ రెడ్డి,ఇంచార్జి పంచాయతీ సెక్రెటరీ కుటుంబరావు అధికారులు ప్రజా ప్రతినిధులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయురాలు విజయలక్ష్మికి సన్మానం

తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 30:

ఇటీవల సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రధానం చేసిన ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డు అందుకున్న పట్టణ కేంద్రంలోని సిద్ధార్థ పాఠశాలలో సీనియర్ ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న తాళ్ల పెల్లి విజయలక్ష్మి జిల్లా స్థాయి అవార్డుకు ఎంపిక అయినందుకు శనివారం సిద్ధార్థ పాఠశాల కరస్పా%శీ%డెంట్ హెచ్ ఎం ముత్తినేని జయప్రకాష్ ఉపాధ్యాయులు మెమొంటో పుష్పగుచ్ఛం అందించి శాలువులతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ సిద్ధార్థ పాఠశాలలో గత 25 సంవత్సరాలుగా చేసిన విద్యా సేవకు గుర్తింపుగా ప్రధానం చేసిన అవార్డు తనకెంతో ఆనందాన్నిచ్చిందన్నారు. ఈ అవార్డు రావడానికి సహకరించిన పాఠశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

# జనవరి 3న నిర్వహించే స్కిల్ డెవలప్మెంట్ భూమి పూజకు సీఎం రేవంత్ రెడ్డి

(మొదటిపేజీ తరువాయి..)

ఈ ప్రాంత నిరుద్యోగ విద్యావంతులకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించడమే ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశ్యమన్నారు.. అంతేకాకుండా అనాధాశ్రమాన్ని కూడా నిర్మించవలసిన పనులు త్వరలో కార్యాచరణ పనులను ప్రారంభించబోతున్నామని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కలిసిన వారిలో హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకుడు తిరుపతి రెడ్డి ఉన్నారు..

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రజా భవన్ లో ప్రజావాణి కి విశేష స్పందన

**- ప్రత్యక్షంగా దరఖాస్తులు తీసుకున్న ఎమ్మెల్యే......**

**- భూ సమస్యలే అత్యధికం.**



అచ్చంపేట నియోజకవర్గం( నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ డిసెంబర్ 30

అచ్చంపేట నియోజకవర్గం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రజా భవన్ క్యాంప్ ఆఫీసులో ఉదయం 9 గంటల నుంచి రెండు గంటల వరకు నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుంది. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ప్రత్యక్షంగా దరఖాస్తుదారులతోటి దరఖాస్తు స్వీకరించి సంబంధిత అధికారులకు వారి సమస్యలను పరిష్కరించాలని దరఖాస్తులను బదిలీ చేస్తున్నారు. నా నియోజకవర్గంలో ఎలాంటి సమస్యలైనా ఈ సందర్భంగా తెలియజేశారు. అదేవిధంగా భూ సమస్యలు ఉంటే అది పరిష్కారానికి కొంత సమయం పడుతుంది ప్రస్తుతం ఉన్న ధరణి పోటల్ మా ప్రభుత్వము రద్దు చేసి భూమాత పోటల్ ను లాంచనంగా ప్రవేశపెట్టినప్పుడు మీ యొక్క భూ సమస్యలన్నీ పరిష్కారానికి నేను తప్పనిసరిగా కృషి చేస్తాను తెలియజేశారు. కావున భూ సమస్య ఉన్న బాధితులందరూ భూమాత పోటల్ వచ్చినప్పుడు మీరందరూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రజా భవన్ కు వచ్చి దరఖాస్తు చేసుకున్నట్లయితే దానికి పరిష్కారానికి కృషి చేస్తానని తెలియజేశారు. ఈ ప్రజావాణి లో మొత్తము 86 మంది సమస్యలు పరిష్కరించాలని దరఖాస్తు చేసుకున్నారు అందులో భాగంగా అత్యధికంగా భూ సమస్యల ఎక్కువ రావడం గమనించవలసిన విషయమని తెలియజేశారు. అక్కడ దరఖాస్తు చేసుకున్న అచ్చంపేట నియోజకవర్గ ప్రజలు ప్రజల మనిషి అంటే ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ నే అని కొనియాడారు.



# జాతీయస్థాయి మల్లఖంబు పోటీలకు జిల్లా క్రీడాకారులు ఎంపిక

- జాతీయ స్థాయిలో ఎంపికైన సిద్ధు, రాము, అనుశ్రీ లు
- చారకొండ జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ
- రాష్ట్రస్థాయికి ఎన్నికైన విద్యార్థులపై పలువురు ప్రశంసలు జల్లు

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ డిసెంబర్ 30:

జాతీయస్థాయిలో నాగర్ కర్నూల్ జిల్లా చారకొండ మండలం జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు క్రీడారంగంలో ఎన్నికైన సిద్ధు రాము అనుశ్రీ లను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, మండల ప్రజలు ప్రశంసించారు. 67 వ. యస్ జిఎఫ్ రాష్ట్ర స్థాయి



మల్లఖంబు టోర్నమెంట్ కం సెలక్షన్స్ గత మూడు రోజులు 28,29,30 తేదీల నుండి జడ్పీహెచ్ఎస్ చారకొండ పాఠశాల నాగర్ కర్నూల్ జిల్లాలో జరిగిన పోటీలలో నాగర్ కర్నూల్ జిల్లా విద్యార్థులు మంచి ప్రతిభను నైపుణ్యాన్ని ప్రదర్శించి జాతీయస్థాయికి ఎన్నిక కావడం జరిగింది. జడ్పిహెచ్ ఎస్ పాఠశాల చారకొండలో 10వ. తరగతి చదువుతున్న క్రీడాకారులు యు/17 సంవత్సర విభాగంలో రాము ,సిద్ధు, అనుశ్రీలు ముగ్గురు వచ్చేనెల 8వ. తారీకు నుండి మధ్యప్రదేశ్ లోనీ ఉజ్జయినీ లో జరుగుతున్న జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగింది. ఈ క్రీడాకారులను జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎం. గోవిందరాజులు, జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి ఎం. పాండు, జిల్లా ఎస్ పి సి సెక్రెటరీ ప్రసాద్ గౌడ్, జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డిలు విద్యార్థులను ప్రత్యేకంగా అభినందిస్తూ, జాతీయ స్థాయిలో కూడా తెలంగాణ రాష్ట్రం తరపున మంచి ప్రతిభ నైపుణ్యాలను ప్రదర్శించి రాణించాలన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎం గోవిందరాజులు ప్రత్యేకంగా అభినందించారు.



## నూతన సంవత్సరం వేడుకలు జరుపుకున్న జి.ఎన్.ఆర్ ఆదిత్య స్కూల్

అచ్చంపేట నియోజకవర్గం డిసెంబర్ (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ 30



అచ్చంపేట పట్టణంలోని జిఎన్ఆర్ ఆదిత్య స్కూల్ యాజమాన్యం విద్యార్థులతో కలిసి నూతన సంవత్సర వేడుకలను నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా జిఎన్ఆర్ ఆదిత్య స్కూల్ కరస్పాండెంట్ వై హేలరాజు మాట్లాడుతూ గడిచిన రోజుల్లో మంచి చెడును అన్నిటిని వదిలేసి విద్యార్థులు నూతన నడవడితో ముందుకు వెళ్లాలని మంచి గమ్యాన్ని చేరుకోవాలని అదేవిధంగా జిఎన్ఆర్ ఆదిత్య స్కూల్లో కాంపిటేటివ్ పరీక్షలకు ప్రిపరేషన్ అవుతున్న విద్యార్థులు నవోదయ పాఠశాలలు , సైనిక్ స్కూళ్లలో, అదేవిధంగా గురుకులాలలో, ఒలంపియాడ్ ఎగ్జామ్ లో పరీక్షలు రాసే వారి ప్రతిభను కనబరిచి జిఎన్ఆర్ అదే అయితే స్కూల్ కు మంచి పేరు తేవాలని తెలియజేయడం జరిగినది

**ఎమ్మెల్యేను సన్మానించిన జిఎన్ఆర్ ఆదిత్య స్కూల్ యజమాన్యం మరియు సిబ్బంది**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రజా భవన్ క్యాంప్ ఆఫీస్ లో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ను జిఎన్ఆర్ ఆదిత్య స్కూల్ యజమాన్యం మరియు వారి యొక్క సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించడం జరిగినది ఈ కార్యక్రమంలో స్కూల్ ఇన్చార్జి సనాబేరా, ఉపాధ్యాయులు కే వినోద్,శర్మ షహీన్ బేగం, మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



## గోవిందపురం(ఏ)గ్రామ ప్రజలులకు తాగునీటి సమస్య పరిష్కరించాలని వినతి పత్రం అందించిన సర్పంచ్ భాగం శ్రీనివాసరావు

**సానుకూలంగా స్పందించిన ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క**

(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు డిసెంబర్ 30:

గోవిందాపురం ఏ గ్రామ సర్పంచ్ బాగం శ్రీనువాసరావు మన మల్లు భట్టి విక్రమార్క జమలపురం టెంపుల్ సందర్శన కార్యక్రమంలో పాల్గొని గ్రామ తాగునీటి సమస్యలు పై గతం లో మిషన్ భగీరథ పైప్ లైన్ వెయ్యకుండా రాయన్నపేట గ్రామం నుంచి పైపులైను వేయకుండా గతంలో వేసిన జాలుమూడి ప్రాజెక్టు వేసిన పైప్ లైన్ తోనే నీటి నీ సరఫరా చేయడం వల్ల రామన్నపేట వరకు పెద్ద పైప్ లైన్ వేసి ఆళ్ళపాడు గోవిందాపురం ఏ కు పైప్ లైన్ గతం లో వెసిన చిన్న పైప్ లైన్ కు ప్రెజర్ వల్ల పైప్ లైన్ పగిలి లీక్ వస్తుండటం వల్ల నెలలో కనీసం పది రోజులు కూడా సరఫరా జరగడం లేదని గోవిందపురం ఏ సర్పంచ్ బాగం శ్రీనువాసరావు ఉప ముఖ్యమంత్రి మన మల్లు భట్టి విక్రమార్క కి తెలియజేశారు.రాయన్నపేట నుంచి గోవిందాపురం ఏ గ్రామం వరకు కొత్త పైప్ లైన్ వేసి గ్రామ ప్రజలు లకు తాగునీటి సమస్యా పరిష్కారం చూపాలని మన ఉప ముఖ్యమంత్రి కి వినతి పత్రం అందించారు.ఉప ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాగం శ్రీనువాసరావు గ్రామ పంచాయితీ సిబ్బంది దారా సురేష్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ లపైన విష ప్రచారాన్ని నమ్మొద్దు,ఎలాంటి షరతులు లేకుండా అందరూ దరఖాస్తు చేసుకోవచ్చు

**కాంగ్రెస్ యువనేత బీపీ నాయక్**

(నేటి ఫోకస్ న్యూస్)ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు డిసెంబర్ 30:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పరిపాలన దిశగా అభయహస్తం ఆరు గ్యారెంటీల అమలు కొరకు దరఖాస్తుల స్వీకరణ చేస్తున్న విషయం అందరికీ తెలిసినదే.రాష్ట్ర ప్రజలందరూ ఆరు గారెంటీల లబ్ధి కొరకు ఎలాంటి షరతులు లేకుండా దరఖాస్తు చేసుకోవచ్చని కాంగ్రెస్ యువనేత బీపీ నాయక్ వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దరఖాస్తుకు సులువైన మార్గంగా ప్రజా పాలన గ్రామసభలను నిర్వహించి ప్రభుత్వాన్ని ప్రజల వద్దకు తీసుకువచ్చే ఆలోచనను రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి మరియు ఉప ముఖ్యమంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు గ్రామ సభలను నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అయితే కొందరు పనిగట్టుకుని ఈ దరఖాస్తులపైన ఆరు గ్యారెంటీ ల పైన అసత్య ప్రచారాలు చేస్తున్నారు. ఈ అసత్య ప్రచారాలను నమ్మవద్దు. రేషన్ కార్డు లేకపోయినా, కులం మరియు ఆదాయ సర్టిఫికెట్ లేకపోయినా, స్థానిక నివాసం కాకపోయినా, ఆధార్ కార్డు సవరణ కాకపోయినా ప్రతి ఒక్కరూ ఆరు గ్యారెంటీ లబ్ధి కొరకు దరఖాస్తు చేసే సౌలభ్యాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా అసత్య ప్రచారాలను నమ్మకుండా ఆరు గ్యారెంటీ ల ఉపయోగాలను ప్రజలకు వివరించాలని,



పేదలకు దరఖాస్తు భర్తీకై అవసరం మేరకు ప్రజలకు అందుబాటులో ఉండాలని, గ్రామసభల నిర్వహణ కూడా ఎవరికి ఏమాత్రం అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను కోరారు. అభయ హస్తం ఆరు గ్యారెంటీ లబ్ధి కొరకు ఎప్పుడైనా మండల అధికారుల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని ఎలాంటి గడువు తేదీ లేదు అని, ప్రజలందరూ ఆందోళనలకు గురికాకుండా ప్రశాంత వాతావరణంలో దరఖాస్తు చేసుకోవాలని కాంగ్రెస్ యువనేత బీపీ నాయక్ కోరారు.

## తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కుని కలిసి వినతి పత్రం ఇచ్చిన పారా మిలిటరీ సైనికులు

**పారామిలిటరీ దళాలు సైనికులు మరియు మాజీ సైనికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు**

(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,డిసెంబర్ 30:

1.ప్రతి జిల్లాలో సైనికుల సొసైటీ కార్యాలయం నిర్మించడానికి ప్రభుత్వ స్థలం కేటాయించి భవన నిర్మాణానికి సహకరించగలరు.

2.అమరులైన జవాన్ల కుటుంబాలకు 50 లక్షల రూపాయలు ఇంట్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఉచిత వైద్యం విద్య ప్రభుత్వం అందించే విధంగా కృషి చేయగలరు.

3.2004 నుండి నిలిపివేయబడిన పెన్షన్ ని అసెంబ్లీలో ప్రస్తావన చేసి పాత పెన్షన్ ని అమల్లోకి తీసుకువచ్చే విధంగా మీ వంతు సైనికులకు సహకరించగలరు.జిల్లాలో ప్రభుత్వ స్థలాన్ని పారామిలటరీ సైనికులకు ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వ ఖరీదులో ఇప్పించి ఆర్మీ స్థలంలో ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వ పథకాల ద్వారా నిర్మిస్తున్న రెండు పడకల గదిలో నిర్మాణాన్ని జవాన్లకు నిర్మించగలరని కోరుచున్నాము.

4.కేంద్ర బలగాలలో మిత్రులు నిర్వహిస్తున్న సైనికులు 20 నుంచి 25 సంవత్సరాల లోపు పదవి విరమణ పొందిన వారికి కనీసం 10 లేదా 15 సంవత్సరాల వ్యవధిలో వారి రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగం కల్పించుటకు కృషి చేయగలరు.

5.దేశ సరిహద్దులో విధులు నిర్వహిస్తున్న పారా మిలిటరీ సైనికుల భూ కబ్జాలు లేదా వారి కుటుంబంలో ఏ ఇతర సమస్యలు ఏర్పడినప్పుడు పోలీస్ స్టేషన్కు గాని నేతలకు దగ్గరకు గాని మరి ఏ ఇతర ప్రభుత్వ ఉద్యోగుల దగ్గరకు వెళ్ళినప్పుడు సైనికులకు వీలైనంత వరకు సహకరించేలా కృషి చేయగలని పారామిలటరీ సైనికులు కోరారు.ఈ కార్యక్రమంలో పారామిలటరీ సైనికులు కూరపాటి భాగ్యరాజు పారామిలాటరీ వెల్ఫేర్ సొసైటీ జిల్లా అధ్యక్షులు,నాగేశ్వరావు ఏఎస్ఐ,కొంగల హనుమంతరావు జాయింట్ సెక్రెటరీ,నంద్రు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి పోరాటాల వారథి – త్యాగాల రథసారథి

**ఘనంగా ఎస్ఎఫ్ఐ 54వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.**

**అమరుల స్ఫూర్తితో నూతన విద్యావిధానం వ్యతిరేకంగా పోరాడుదాం - ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు**

**ఎస్ఎఫ్ఐ జెండా ఆవిష్కరణ చేసిన ఖమ్మం జిల్లా ప్రథమ కార్యదర్శి ఎం.సుబ్బారావు.**






(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు డిసెంబర్ 30

ఖమ్మం భారత దేశ విద్యార్థి ఉద్యమంలో అనేక విద్యార్థి ఉద్యమాలు నడిపిన ఎస్ఎఫ్ఐ, విద్యార్థి ఉద్యమాల వేగుచుక్క ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం ఖమ్మంలో ఘనంగా నిర్వహించారు.

– స్థానిక ఎస్ఆర్ బిజిఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ ,పి.జి. కళాశాల ముందు నూతనంగా నిర్మించిన గద్దెను ఆవిష్కరణ చేసి, ఎస్ఎఫ్ఐ లక్ష్యాలు అయిన " స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, సోషలిజం" జెండాను ఆవిష్కరించారు. అంతకు ముందు జాతీయోద్యమ వీరుడు భగత్ సింగ్ చిత్రపటానికి పూలదండతో జోహర్లు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి.ప్రవీణ్ అధ్యక్షత జరిగిన సభలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు మాట్లడుతూ దేశంలో 1936 లోనే బ్రిటిషు సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా విద్యార్థులను స్వాతంత్ర్య ఉద్యమంలో నిలిపిన స్ఫూర్తితో భగత్ సింగ్ ఆశయాలు సాధనకు పోరాడి ,స్వాతంత్ర్యం సాధించిన తర్వాత నాటి కాంగ్రెస్ విద్యారంగంను విస్మరించి, దేశంలో అసమానతలు పెంచిన సందర్భంగా " అందరికి విద్య-అందరికీ ఉపాధి" కల్పించాలని అసలైన స్వాతంత్ర్య ఫలాలు అందరికీ అందలాలని 1970 డిసెంబర్ 29-31 వరకు మొదటి మహాసభలు కేరళ రాష్ట్రం త్రివేండంలో జరుపుకోని ఈ దేశంలో ఆవిర్భావం చెందిందని అన్నారు. నాటి నుండి నేటి వరకు రాజ్యాంగ రక్షణ, విద్యారంగంలో సమాన విద్యావకాశాలు, అందరికీ చదువు, చదువుకున్న వారికి ఉపాధి కల్పించాలని అనేక పోరాటాలు నడిపింది, ఎమర్జెన్సీ వ్యతిరేకంగా పోరాడింది, దేశంలో విద్యార్థి హక్కులు కోసం నినాదించింది. విద్య ప్రైవేటీకరణ, వ్యాపారీకరణ, కేంద్రీకరణ, కషాయికరణ వ్యతిరేకంగా నిఖరమైన విద్యార్థి ఉద్యమాలు కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు నడుపుతుందని అన్నారు. నేడు దేశాని పాలిస్తున్న బిజెపి తన మాతృసంస్థ ఆరెస్సెస్ ఎజెండా విద్యారంగంలో అమలు చేయాలని కుట్రలు చేస్తుందని,విద్యారంగంలో సిలబస్ మార్పులు, జాతీయోద్యమ వీరుల చరిత్ర పాఠ్యాంశాల్లో నుండి తీసివేయడం చేస్తుంది. చదువులలో మూఢ విశ్వాసాలు నింపి విద్య రంగంను విద్వేషాలు రెచ్చగోడుతుందని బిజెపి విధానాలుపై పోరాడలన్నారు. నూతన విద్యావిధానం పేరుతో ప్రభుత్వ విద్యారంగంలో కార్పొరేట్ శక్తులను, వీదేశీ యూనివర్శిటీలను తీసుకుని వచ్చి దేశ విద్యారంగాన్ని ధ్వంసం చేయాలని చూస్తుందని అన్నారు.యూనివర్శిటీ లలో ప్రజాస్వామ్య హక్కులు లేకుండా చేస్తున్నారు, రాజ్యాంగ హక్కులు హరిస్తూ రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నంగా విద్య విధానం మార్పులు చేశారని అన్నారు. బిజెపికి వ్యతిరేకంగా పోరాడటమే విద్యార్థుల ముందున్న అసలైన కర్తవ్యం అని ఆయన తెలిపారు.జెండావిష్కరణ చేసిన ఖమ్మం జిల్లా మొట్టమొదటి ఎస్ఎఫ్ఐ కార్యదర్శి ఎం. సుబ్బారావు మాట్లడుతూ దేశంలో, రాష్ట్రంలో అనేక విద్యార్థి ఉద్యమాలు నడిపిన ఘనమైన చరిత్ర ఎస్ఎఫ్ఐ కి ఉందని ఈ జిల్లాలో సంక్షేమ విద్యార్థుల తరుపున, ప్రైవేటు విద్యావిధానం వ్యతిరేకంగా సమరశీల పోరాటాలు ఎస్ఎఫ్ఐ నడిపిందని గుర్తు చేశారు. ఎంతోమంది భాధ్యత యుతమైన వ్యక్తులకు తయారు చేసిందని ఆయన అన్నారు.ఎస్ఎఫ్ఐ పూర్వ జిల్లా కార్యదర్శి సి. హెచ్.రమేష్ మాట్లాడుతూ అనేక సమస్యలు పరిష్కారం కోసం పోరాడిన ఎస్ఎఫ్ఐ ఈ జిల్లా లో సైకిల్ యాత్రలు, ఉపాధి కోసం, ఫీజు రీయంబర్స్ మెంట్స్ కోసం ఉద్యమించిందని అన్నారు.ఈ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యురాలు పర్వీన్ జిల్లా ఉపాధ్యక్షులు రాజు సహాయ కార్యదర్శులు ప్రేమ్ కుమార్ వీరేందర్ జిల్లా కమిటీ సభ్యులు సంగీత, రాగిణి, నవ్య, పూజిత, నవ్య, షరీఫా, సుమలత, ప్రవళిక ,భువనేశ్వరి,గంగోత్రి తదితరులు పాల్గొన్నారు.అభినందనలతో

**టి. ప్రవీణ్ జిల్లా కార్యదర్శి**
**8465813109**

# విద్యార్థులు లక్ష్య సాధనకు కృషి చేయాలి

**సిఐ సత్యనారాయణ**

తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 30:




విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యం ఏర్పరుచుకుని దానిని సాధించే దిశగా ముందడుగు వేయాలని సీఐ సత్యనారాయణ అన్నారు. శనివారం డివిజన్ కేంద్రంలోని ఆర్యభట్ట హై స్కూల్ లో పాఠశాల కరస్పాండెంట్ నేలకుర్తి మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో కల్చరల్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దే క్రమంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నారని, వారు పడుతున్న కష్టాన్ని పిల్లలు గుర్తించి ఉత్తమంగా చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని కోరారు. తల్లిదండ్రుల శ్రమకు తగిన గుర్తింపునివ్వాలని పేర్కొన్నారు. చదువుకుంటున్న పాఠశాలకు, పెంచిన తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు. ఏ పనికైనా ప్రణాళిక ముఖ్యమని, సిలబస్ ను, సబ్జెక్టును విభజించుకొని ఆ మేరకు సాధన చేయాలన్నారు. తద్వారా వార్షిక పరీక్షల్లో విజయం సాధిస్తారన్నారు. విద్యార్థులు ఈ వయసులో బద్ధకం దరిచేరనీయవద్దని, పారే నదిలా నిత్య చైతన్య శీలిలా విద్యార్థి ఉండాలన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడలు అవసరమని తెలిపారు. ఆర్యభట్ట పాఠశాల నిర్వాహకులు విద్యార్థులను అన్ని రంగాల్లో ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. సాంస్కృతిక ప్రదర్శనలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సీఐ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యుడు దూలం శ్రీనివాస్,విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రమాద బాధితురాలికి అండగా నిలుస్తాం

**-ఎమ్మెల్యే మేఘా రెడ్డి**

వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) డిసెంబర్ 30:



జిల్లా కేంద్రంలోని 23వ వార్డులో శుక్రవారం రాత్రి షార్ట్ సర్క్యూట్ తో లేడీస్ కార్నర్ కాలి బూడిదయింది. దీంతో షాపు నిర్వాహకురాలు స్వప్న దిక్కుతోచని స్థితిలో ఉండగా స్థానిక వార్డు సభ్యులు జానంపేట నాగరాజు వెంటనే ఎమ్మెల్యే మెగా రెడ్డి దృష్టికి తెచ్చారు. ఎమ్మెల్యే స్పందిస్తూ కాలి బూడిదైన షాపును పరిశీలించి స్వప్నను ఓదార్చారు. మూడేళ్ల క్రితం భర్త చనిపోయి ఇద్దరు పిల్లలతో జీవితం గడుపుతూ చిన్న షాపు నడుపుతుండగా దురదృష్టవశాత్తు అగ్ని ప్రమాదం చోటుచేసుకుని సర్వం కోల్పోయానని ఆమె కన్నీటి పర్యంతమైంది. చలించిన ఎమ్మెల్యే మెగా రెడ్డి వెంటనే పదివేల ఆర్థిక సాయం అందజేసి ఇద్దరి పిల్లల చదువుల బాగోగులు తాను చూసుకుంటానని ఇంకా ప్రభుత్వం నుంచి సాయం అందే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చందర్ లక్కాకుల సతీష్ కుమార్ శ్రీనివాస్ గౌడ్ బ్రహ్మం చారి సింగోటం నాయుడు పాల్గొన్నారు.

# సిద్ధార్థ పాఠశాలలో ముందస్తు నూతన సంవత్సర వేడుకలు

తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్) డిసెంబర్ 30:

డివిజన్ కేంద్రంలో ఉన్న సిద్ధార్థ పాఠశాలలో 2024 ముందస్తు నూతన సంవత్సర వేడుకలను పాఠశాల కరస్పాండెంట్ ముత్తినేని జయప్రకాష్ ఆధ్వర్యంలో శనివారం పాఠశాల ఆవరణలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ ముత్తినేని సోమేశ్వరరావు కేక్ కట్ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరంలో విద్యార్థులు అనుకున్న లక్ష్యాలను సాధించే దిశగా ప్రయత్నం చేయాలని కోరారు. నూతన సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కుమారస్వామి, ఎల్లా గౌడ్, రాజు, ప్రభాకర్ ,భానుచందర్, రమేష్, విజయలక్ష్మి, మంజుల, కల్పన, కోమల, కవిత, శ్రావణి, శోభ, ప్రణీత, సోమేశ్వరి తదితరులు పాల్గొన్నారు.